www.siridaily.com
RNI TG TEL/ 26/A0381

# సిరి

People's Voice వార్తపత్రిక

సోమవారం
ఆగస్టు-17-2026

సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 216

MEDAK, SANGAREDDY, SIDDIPET
పేజీలు : 4

## సీఎం రేవంత్‌రెడ్డి సభ ప్రజలకు తీవ్ర నిరాశ

- మున్సిపల్‌లో ఒక్కో వార్డుకు రూ. 8 కోట్లు ఎందుకు ప్రకటించలేదు?
- సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలను అవమానించేలా సీఎం సభ
- ప్రభుత్వ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ సభగా మార్చారు
- క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ నాయకుల మీడియా సమావేశం

2



# దటీజ్ జగ్గారెడ్డి !

## సంగారెడ్డి సీఎం సభ గ్రాండ్ సక్సెస్

- పూర్తిగా భుజస్కంధాలపై వేసుకుని ముందుకు నడిపిన నేత
- నియోజకవర్గం మొత్తం ఫ్లెక్సీలు, భారీ హోర్డింగులతో కళకళ
- పర్యటన ఖరారైన నాటి నుంచి అక్కడే మకాం
- ఎక్కడ చూసినా పండగలా వాతావరణం
- ఇలాంటి ఏర్పాట్లు జగ్గారెడ్డి తప్ప వేరెవ్వరూ చేయలేరంటూ ప్రశంసలు
- అందరినీ కోఆర్డినేట్ చేయడంలో ఆయనది ప్రత్యేక శైలి
- ఒకప్పుడు రాహుల్ గాంధీ సభ కోసం సొంత భూములను అమ్మిన నిబద్ధత
- ఆ చారిత్రాత్మక సభతోనే అగ్రనేత మనసు దోచుకున్న జగ్గన్న







సంగారెడ్డి గడ్డపై నిర్వహించిన ముఖ్యమంత్రి బహిరంగ సభను మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి తన భుజస్కంధాలపై వేసుకుని గ్రాండ్ సక్సెస్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి పర్యటన ఖరారైన దగ్గరి నుంచే జగ్గారెడ్డి సంగారెడ్డిలోనే పూర్తిస్థాయిలో తిష్టవేసి ప్రతిక్షణం వ్యూహాలు రచిస్తూ ముందుకు సాగారు. నియోజక వర్గ వ్యాప్తంగా ప్రధాన రహదారుల వెంట కిలోమీటర్ల మేర భారీ ఫ్లెక్సీలు, కటౌట్లు, రంగురంగుల డిజైనర్ హోర్డింగులతో పట్టణాన్ని అత్యంత సుందరంగా ముస్తాబు చేశారు. ప్రమాణికమైన ఏర్పాట్లు, సుదూర ప్రణాళికతో కూడిన జన సమీకరణ, క్రమశిక్షణతో కూడిన నిర్వహణను చూసి సీఎం రేవంత్ రెడ్డి ఫిదా అయ్యారు. - (ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)

3



## సీరియల్ హంతకుల ముఠా గుట్టురట్టు !

- రామక్క పేట కేసును ఛేదించిన పోలీసులు
- తల్లీ, కుమారులు..వరుస హత్యలు
- మరో నాలుగు మర్డర్లకు ప్లాన్
- డబ్బు సంపాదనే లక్ష్యం
- నిందితుల్లో ఒకరు మైనర్

4

## పరిశ్రమలు పెరుగుతున్నాయి..
## ఆసుపత్రి మాత్రం ఎక్కడ?

- గుమ్మడిదలకు 100 పడకల ఆసుపత్రి వచ్చేనా
- పారిశ్రామిక ప్రాంతంగా శరవేగంగా అభివృద్ధి
- ప్రమాదాలు జరిగినప్పుడు అత్యవసర వైద్యం కరువు
- ప్రజల ప్రాణాల భద్రత దృష్ట్యా ఆసుపత్రి నిర్మాణాన్ని త్వరగా చేపట్టాలని డిమాండ్

4

### ప్రతిపాదనలు సిద్ధం.. ఆసుపత్రి నిర్మాణానికి మోక్షమెప్పుడు?



గుమ్మడిదల, ఆగస్టు 16 (సిరి న్యూస్ ): పారిశ్రామిక ప్రాంతంగా శరవేగంగా అభివృద్ధి చెందుతున్న గుమ్మడిదలలో ప్రజలకు అత్యవసరమైన 100 పడకల ఆసుపత్రి నిర్మాణం కలగానే మిగిలిపోతోందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. పరిశ్రమలు అధికంగా ఉన్న ఈ ప్రాంతంలో తరచూ ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశం ఉన్నప్పటికీ, ప్రమాదాల సమయంలో క్షతగాత్రులకు తక్షణమే మెరుగైన వైద్యం అందించే స్థాయి ప్రభుత్వ ఆసుపత్రి అందుబాటులో లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.



## కొల్లూరు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో జాబ్ మేళా

### తెల్లాపూర్ నైబర్‌హుడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాబ్ మేళా

- 11 కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు
- భారీగా హాజరైన నిరుద్యోగ యువత

2

# సీఎం రేవంత్‌రెడ్డి సభ ప్రజలకు తీవ్ర నిరాశ

- మున్సిపల్‌లో ఒక్కో వార్డుకు రూ.8 కోట్లు ఎందుకు ప్రకటించలేదు?
- సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలను అవమానించేలా సీఎం సభ
- ప్రభుత్వ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ సభగా మార్చారు
- క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ నాయకుల మీడియా సమావేశం
- ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని విమర్శ



**సంగారెడ్డి, ఆగస్టు 16 (సిరిన్యూస్) :** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంగారెడ్డి పర్యటన సందర్భంగా నిర్వహించిన సభ ప్రజలకు తీవ్ర నిరాశను మిగిల్చిందని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. ప్రభుత్వ అధికారిక కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ సమావేశంగా మార్చారని, స్థానిక ఎమ్మెల్యేకు కనీస సమాచారం ఇవ్వకుండా కార్యక్రమం నిర్వహించడం అహంకారానికి నిదర్శనమని ఆరోపించారు. సంగారెడ్డి మున్సిపాలిటీలోని ప్రతి వార్డుకు రూ.8 కోట్ల చొప్పున నిధులు ప్రకటిస్తారని ప్రజలు ఆశించారని, కానీ ముఖ్యమంత్రి ఆ విషయంపై ఎలాంటి ప్రకటన చేయలేదని ప్రశ్నించారు. సంగారెడ్డి పట్టణ అభివృద్ధికి అవసరమైన నిధులు, పెండింగ్‌లో ఉన్న SDF, TUFIDC, మార్కెట్‌యార్డుల నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి అధికారిక పర్యటన కేవలం రాజకీయ కార్యక్రమంగా కాకుండా సంగారెడ్డి జిల్లా అభివృద్ధికి ఉపయోగం లేదని తెలిపారు. సంగారెడ్డి జిల్లా పర్యటనకు వచ్చి ప్రజలకు ఏం ఇచ్చారు? మాటలు తప్ప నిధులు ఎక్కడ? హామీలు ఎక్కడ? అభివృద్ధి ప్రకటనలు ఎక్కడ? అని ప్రశ్నించారు.

### ప్రజల ఆశలపై నీళ్ళు చల్లిన సీఎం

సీఎం సంగారెడ్డికి వస్తున్నారంటే జిల్లా ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని, జిల్లాకు కొత్త అభివృద్ధి పనులు, నిధులు, కీలక ప్రాజెక్టులపై ప్రకటనలు వస్తాయని ఎదురుచూశారని కానీ సీఎం పర్యటనలో సంగారెడ్డి నియోజకవర్గానికి గానీ, జిల్లాకు గానీ కొత్తగా చెప్పుకోదగ్గ నిధులు ప్రకటించకుండా ప్రజల ఆశలపై నీళ్లు చల్లారని విమర్శించారు. " కొండంత ఆశ పెట్టుకుంటే గోరంత కూడా ఇవ్వలేదు. చేతిలో చిల్లిగవ్వ లేకుండా మాటలతో కోటలు కట్టారు." అని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ అధికారిక కార్యక్రమాన్ని కూడా రాజకీయ వేదికగా మార్చి గత ప్రభుత్వాన్ని విమర్శించడం తప్ప, ప్రస్తుత ప్రభుత్వం సంగారెడ్డి జిల్లాకు ఏం చేయబోతుందో చెప్పలేదని అన్నారు. సంగారెడ్డి జిల్లా అభివృద్ధికి ఎన్నో అవసరాలు ఉన్నాయని, పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి చేయడంతో పాటు కొత్తగా రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, వైద్యం, విద్య, మౌలిక వసతులకు నిధులు కేటాయించాల్సిన అవసరం ఉందన్నారు. కానీ సీఎం పర్యటనలో వీటిపై ఒక్క స్పష్టమైన హామీ కూడా ఇవ్వకపోవడం ప్రజలను మోసం చేయడమేనని విమర్శించారు. "పొగడ్తలతో పొట్ట నిండదు.. మాటలతో అభివృద్ధి జరగదు. మాట ఇచ్చి మరిచిపోవడం సులభం.. కానీ ప్రజలు మాత్రం మరిచిపోరు." అన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించాల్సిన అధికారిక కార్యక్రమాన్ని రాజకీయ ప్రచార సభలా మార్చడం సరికాదని, సీఎం రేవంత్ రెడ్డి ఇకనైనా రాజకీయ విమర్శలు పక్కనపెట్టి సంగారెడ్డి జిల్లా అభివృద్ధికి నిధులు, ప్రాజెక్టులు ప్రకటించాలని డిమాండ్ చేశారు. సంగారెడ్డి ప్రజలు మాటలు కాదు.. చేతల్లో అభివృద్ధి, ప్రకటనలు కాదు.. నిధులు, హామీలు కాదు.. అమలు కోరుకుంటున్నారని స్పష్టం చేశారు. మీడియా సమావేశంలో ఎస్కే రషీద్, మండల పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, విఠల్, చక్రపాణి, కౌన్సిలర్ జాఫర్, కాసిని శ్రీకాంత్, పార్టీ నాయకులు కౌన్సిలర్ లు తదితరులు పాల్గొన్నారు.

# కొల్లూరు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో జాబ్ మేళా

**11 కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు**

## భారీగా హాజరైన నిరుద్యోగ యువత

## స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యం: రమణ ఈశ్వరగారి

## తెల్లాపూర్ నైబర్‌హుడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాబ్ మేళా

**రామచంద్రపురం, ఆగస్టు 16 (సిరి న్యూస్):** నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే లక్ష్యంతో తెల్లాపూర్ నైబర్‌హుడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొల్లూరు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల వద్ద జాబ్ మేళా నిర్వహించారు. ఈ మేళాలో 11 ప్రముఖ కంపెనీలు పాల్గొని వివిధ ఉద్యోగ అవకాశాలను అందించా యి. కొల్లూరు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లతో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో నిరుద్యోగ యువత హాజరై ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఎంపికైన అభ్యర్థులకు కొల్లూరు ఎస్ఐ రాంబాబు నియామక పత్రా లను అందజేశారు. అందుబాటులోకి వచ్చిన ఉద్యోగ అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

ఈ సందర్భంగా తేనా అధ్యక్షుడు రమణ ఈశ్వర గారి మాట్లాడుతూ, స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ముం దుకు వచ్చిన కంపెనీలకు కృతజ్ఞతలు తెలిపారు. జాబ్ మేళా విజయవంతం కావడానికి సహకరించిన లయన్స్ క్లబ్ తెల్లాపూర్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. స్థానిక యువతకు ఉద్యోగ, నైపుణ్యాభివృద్ధి అవకాశాలను మరింత చేరువ చేసేందుకు భవిష్యత్తులోనూ ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో తేనా ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు రవి రమణ, ప్రతాప్, రవీందర్, లయ న్స్ క్లబ్ సభ్యులు లక్ష్మీనారాయణ, సుభాష్ బాబు, శివ రామ రెడ్డి, అవంతి పాల్గొన్నారు. జాబ్ మేళాలో 24/7 జాబ్స్ నుంచి పుల్లూరి చందర్, ఐసీఐసీఐ బ్యాంక్ నుంచి ప్రణవి, మెడ్‌ప్లస్ నుంచి జగన్, క్యాప్‌స్టన్ సర్వీ సెస్ నుంచి బాబురావు, విస్కాన్ ఏవియేషన్ నుంచి సుప్రియ, సీజీఎస్ స్టాఫింగ్ నుంచి రాజేష్ తదితర కంపెనీల ప్రతినిధులు పాల్గొని అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను నిర్వహించారు.



సంగారెడ్డి గడ్డపై నిర్వహించిన ముఖ్యమంత్రి బహిరంగ సభను మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి తన భుజస్కంధాలపై వేసుకుని గ్రాండ్ సక్సెస్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి పర్యటన ఖరారైన దగ్గరి నుంచే జగ్గారెడ్డి సంగారెడ్డిలోనే పూర్తిస్థాయిలో తిష్టవేసి ప్రతిక్షణం వ్యూహాలు రచిస్తూ ముందుకు సాగారు. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రధాన రహదారుల వెంట కిలోమీటర్ల మేర భారీ ఫ్లెక్సీలు, కటౌట్లు, రంగురంగుల డిజైనర్ హోర్డింగులతో పట్టణాన్ని అత్యంత సుందరంగా ముస్తాబు చేశారు. ప్రమాణికమైన ఏర్పాట్లు, సుదూర ప్రణాళికతో కూడిన జన సమీకరణ, క్రమశిక్షణతో కూడిన నిర్వహణను చూసి సీఎం రేవంత్ రెడ్డి ఫిదా అయ్యారు.

- (ప్రత్యేక ప్రతినిధి -సిరిన్యూస్)







# దటీజ్ జగ్గారెడ్డి !

## సంగారెడ్డి సీఎం సభ గ్రాండ్ సక్సెస్

- పూర్తిగా భుజస్కంధాలపై వేసుకుని ముందుకు నడిపిన నేత
- నియోజకవర్గం మొత్తం ఫ్లెక్సీలు, భారీ హోర్డింగులతో కళకళ
- పర్యటన ఖరారైన నాటి నుంచి అక్కడే మకాం
- ఎక్కడ చూసినా పండగలా వాతావరణం
- ఇలాంటి ఏర్పాట్లు జగ్గారెడ్డి తప్ప వేరెవ్వరూ చేయలేరంటూ ప్రశంసలు
- అందరినీ కోఆర్డినేట్ చేయడంలో ఆయనది ప్రత్యేక శైలి
- ఒకప్పుడు రాహుల్ గాంధీ సభ కోసం సొంత భూములను అమ్మిన నిబద్ధత
- ఆ చారిత్రాత్మక సభతోనే అగ్రనేత మనసు దోచుకున్న జగ్గన్న

### భద్రత, ప్రజా సౌకర్యాలకే ప్రాధాన్యం

సభ నిర్వహణలో భద్రతా విషయాలకు, సభకు వచ్చే సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడటంలో జగ్గారెడ్డి ప్రత్యేక శ్రద్ధ వహించి పనిచేశారు. నియోజకవర్గ పరిధిలోని ప్రతి మూలమూల నుంచి, గ్రామా గ్రామం నుంచి జనం వెల్లువలా భారీగా తరలివచ్చేలా ప్రత్యేక రవాణా వసతులు కల్పించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలుచేపట్టేలా చేశారు. ఒకవైపు పార్టీ శ్రేణులు, మరోవైపు ప్రభుత్వ యంత్రాంగం, అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ కీలక పాత్ర పోషించి, సీఎం సభను ఊహించని రీతిలో సూపర్‌హిట్ చేశారు.

### అన్నీ తానై పర్యవేక్షణ

సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభ ఖరారైన నాటి నుం చే సభను దిగ్విజయం చేయడానికి జగ్గారెడ్డి అన్నీ తానై ముందడుగు వేశారు. ఎక్కడా ఎలాంటి చిన్నపాటి లోటు పాట్లు కూడా రాకుండా పక్కా వ్యూహంతో ముందుకు సాగారు. సభను ఏ స్థాయిలో సక్సెస్ చేయాలనే దానిపై ముందస్తుగానే పక్కా రూట్ మ్యాప్, ప్రణాళిక రూపొందించారు. ఆ ప్లాన్‌కు తగ్గట్టుగానే క్షేత్రస్థాయి శ్రేణులను అనుక్షణం కార్యోన్ముఖులను చేస్తూ, స్థానిక ప్రతినిధులకు బాధ్యతలు అప్పగించి, సభ నిర్వహణలో తన సమర్ధవంతమైన నాయకత్వ ముద్రను మరోసారి నిరూపించుకున్నారు.



### క్లిష్ట సమయాల్లో కాంగ్రెస్‌కు అండగా...

గతంలో కాంగ్రెస్ తీవ్ర క్లిష్ట పరిస్థితుల్లో, ఆశాజనకంగా లేని వాతావరణంలో ఉన్నప్పుడు నిర్వహించిన రాహుల్ గాంధీ సభను జగ్గారెడ్డి ఎంత దిగ్విజయంగా పూర్తి చేశారో ప్రతిఒక్కరూ గుర్తుచేసుకున్నారు. ఆనాడు రాహుల్ గాంధీ సభ విజయవంతం కావడం వల్లే తెలంగాణ కాంగ్రెస్ శ్రేణుల్లో ఒక రకమైన నూతనోత్సాహం నిండింది. పార్టీ నాయకులు ఎవరూ ధైర్యం సడలి వేరే పార్టీలోకి వెళ్లకుండా కాపాడుకోగలిగామని నాటి రాహుల్ గాంధీ చారిత్రాత్మక సభతోనే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని ఓటు బ్యాంక్ పెరిగింది. అధికారంలోకి రావడానికి పునాది పడింది.

### రాహుల్ మనసు దోచిన జగ్గారెడ్డి...

అప్పటి రాహుల్ గాంధీ సభ కోసం జగ్గారెడ్డి చూపిన నిబద్ధత, త్యాగం సాటిలేనిది. పార్టీ నిర్వహించే ప్రతిష్టాత్మక సభ కోసం ఏకంగా తన సొంత ఆస్తులను, భూములను అమ్మి, అప్పులు తెచ్చి మరీ ఆ సభను గ్రాండ్ సక్సెస్ చేశారు. ఆ చారిత్రాత్మక సభ ద్వారానే జగ్గారెడ్డి నేరుగా కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ మనసును దోచుకున్నారు. పార్టీ పట్ల ఆయనకున్న అంకితభావం, క్రమశిక్షణ, నిబద్ధత, సొంత ప్రయోజనాల కంటే పార్టీ ప్రయోజనాలే ముఖ్యమని నమ్మే నేత జగ్గారెడ్డి.



### కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్

సంగారెడ్డి వేదికగా జరిగిన సభలో ప్రమాణికమైన, అద్భుతమైన ఏర్పాట్లతో సీఎం రేవంత్ రెడ్డిని మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి పూర్తిగా ఆకట్టుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవ పండుగ వాతావరణంలో జగ్గారెడ్డి ప్రత్యక్ష పర్యవేక్షణలో జరిగిన ఈ సభ ఊహించని విధంగా ఘన విజయం సాధించడంతో, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, శ్రేణులందరిలోనూ సరికొత్త ఉత్సాహం నిండింది.

- గుమ్మడిదలకు 100 పడకల ఆసుపత్రి వచ్చేనా
- పారిశ్రామిక ప్రాంతంగా శరవేగంగా అభివృద్ధి
- ప్రమాదాలు జరిగినప్పుడు అత్యవసర వైద్యం కరువు
- ప్రజల ప్రాణాల భద్రత దృష్ట్యా ఆసుపత్రి నిర్మాణాన్ని త్వరగా చేపట్టాలని డిమాండ్

## పరిశ్రమలు పెరుగుతున్నాయి..

# ఆసుపత్రి మాత్రం ఎక్కడ?

### ప్రతిపాదనలు సిద్ధం.. ఆసుపత్రి నిర్మాణానికి మోక్షమెప్పుడు?



గుమ్మడిదల, ఆగస్టు 16 (సిరి న్యూస్ ): పారిశ్రామిక ప్రాంతంగా శరవేగంగా అభివృద్ధి చెందుతున్న గుమ్మడిదలలో ప్రజలకు అత్యవసరమైన 100 పడకల ఆసుపత్రి నిర్మాణం కలగానే మిగిలిపోతోందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. పరిశ్రమలు అధికంగా ఉన్న ఈ ప్రాంతంలో తరచూ ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశం ఉన్నప్పటికీ, ప్రమాదాల సమయంలో క్షతగాత్రులకు తక్షణమే మెరుగైన వైద్యం అందించే స్థాయి ప్రభుత్వ ఆసుపత్రి అందుబాటులో లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గుమ్మడిదల మండలం పారిశ్రామికంగా శరవేగంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ, అందుకు అనుగుణంగా వైద్య సదుపాయాలు మాత్రం అందుబాటులోకి రాలేదు. ప్రస్తుతం ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరిమిత స్థాయిలోనే వైద్య సేవలు అందుతున్నాయి. అత్యవసర పరిస్థితులు, ప్రమాదాలు, తీవ్ర గాయాలు వంటి సందర్భాల్లో మెరుగైన వైద్యం కోసం బాధితులను ఇతర ప్రాంతాల్లోని ప్రభుత్వ లేదా ప్రైవేటు ఆసుపత్రులకు తరలించాల్సిన పరిస్థితి నెలకొంటోంది. దీంతో సమయం, ఖర్చు రెండూ భారంగా మారుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### మంత్రి ఆదేశాలతో కదిలిన ప్రతిపాదనలు

గుమ్మడిదల ప్రాంతానికి 100 పడకల ఆసుపత్రి అవసరాన్ని గుర్తించిన స్థానిక నాయకులు గతంలో ఆరోగ్యశాఖ మంత్రిని కలిసి ఆసుపత్రి మంజూరు చేయాలని కోరారు. దీనిపై స్పందించిన మంత్రి అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, టీజీఎంఎస్ఐడీసీ ఇంజనీరింగ్ అధికారులు గుమ్మడిదల పీహెచ్‌సీ ప్రాంగణాన్ని పరిశీలించి ఆసుపత్రి నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని పరిశీలించారు. అధికారుల పరిశీలన అనంతరం 100 పడకల ఆసుపత్రితో పాటు ట్రామా కేర్ సెంటర్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. ఆసుపత్రి నిర్మాణానికి సుమారు 97170 చదరపు అడుగుల ఏరియా అవసరమని అధికారులు గుర్తించారు. నిర్మాణానికి సంబంధించిన ఎస్టిమేట్లు కూడా సంబంధిత అధికారులు సిద్ధం చేశారు.



### పారిశ్రామిక ప్రాంతానికి ట్రామా కేర్ అత్యవసరం

గుమ్మడిదల చుట్టుపక్కల అనేక పరిశ్రమలు ఉండటంతో భారీ వాహనాల రాకపోకలు, పారిశ్రామిక కార్యకలాపాలు అధికంగా ఉంటాయి. దీంతో రోడ్డు ప్రమాదాలు, పారిశ్రామిక ప్రమాదాలు చోటుచేసుకున్నప్పుడు క్షతగాత్రులకు అత్యవసర వైద్యం అందించడం అత్యంత కీలకం. అయితే సమీపంలో పూర్తి స్థాయి అత్యవసర వైద్య సదుపాయాలు లేకపోవడంతో బాధితులను దూర ప్రాంతాలకు తరలించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ప్రమాదం జరిగిన సమయంలో అంబులెన్స్‌లో బాధితులను తరలించేందుకు పట్టే సమయం కీలకంగా మారుతుంది. ఈ నేపథ్యంలో గుమ్మడిదలలో ప్రతిపాదించిన ట్రామా కేర్ సెంటర్‌తో కూడిన 100 పడకల ఆసుప త్రి నిర్మాణం కేవలం వైద్య సదుపాయం మాత్రమే కాకుండా పారిశ్రామిక ప్రాంత ప్రజల ప్రాణాలకు రక్షణ కవచంగా నిలిచే అవకాశం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.



### ప్రతిపాదనలు సిద్ధం.. ఆమోదం ఎప్పుడు?

అధికారుల స్థల పరిశీలన, అంచనాల తయారీ వంటి ప్రక్రియలు పూర్తయినప్పటికీ ఆసుపత్రి నిర్మాణం ఎప్పుడు ప్రారంభమవుతుందనే దానిపై స్పష్టత లేకపోవడం ప్రజల్లో అసంతృప్తికి కారణమవుతోంది. ఇక ఆలస్యం చేయకుండా పరిపాలనా, ఆర్థిక అనుమతులు పూర్తి చేసి నిర్మాణ పనులు ప్రారంభించాలని ప్రజలు కోరుతున్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఈ అంశాన్ని ప్రాధాన్యంగా తీసుకుని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. పారిశ్రామిక ప్రాంతంగా అభివృద్ధి చెందుతున్న గుమ్మడిదలకు రోడ్లు, పరిశ్రమలు ఎంత అవసరమో ప్రజల ప్రాణాలను కాపాడే అత్యవసర వైద్య సదుపాయాలు కూడా అంతే అవసరమని పేర్కొంటున్నారు.

# సీరియల్ హంతకుల ముఠా గుట్టురట్టు!

- రామక్క పేట కేసును ఛేదించిన పోలీసులు
- తల్లీ, కుమారులు.. వరుస హత్యలు
- మరో నాలుగు మర్డర్లకు ప్లాన్
- డబ్బు సంపాదనే లక్ష్యం
- నిందితుల్లో ఒకరు మైనర్



సిద్దిపేట, ఆగస్టు 16(సిరిన్యూస్) : వరుసగా హత్యలు చేస్తున్న ముఠాను పోలీసులు గుట్టురట్టు చేశారు. సులభంగా డబ్బు సంపాదించాలనే లక్ష్యంతో పక్కా ప్రణాళికతో వరుస హత్యలకు పాల్పడిన తల్లి, కుమారులను పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల్లో ఒకరు మైనర్ కావడం గమనార్హం. ఆస్తి తగాదాలు, ఇతర గొడవలు ఉన్న వ్యక్తులు, ఒంటరిగా ఉన్న మహిళలను లక్ష్యంగా చేసుకొని దోచుకోవడమే కాకుండా ప్రాణాలు కూడా తీశారు. ఇప్పటికే రెండు హత్యలకు పాల్పడగా, మరో నలుగురిని టార్గెట్ గా ఎంచుకున్నట్లు వెల్లడైంది. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను ఆదివారం పోలీస్ కమిషనరేట్ లో సీపీ రష్మీ పెరుమాళ్ వెల్లడించారు. ఈ నెల 8న రామక్కపేట గ్రామానికి చెందిన వనం నర్సయ్య పొలం దగ్గర రోడ్డు పక్కన పాక్షికంగా కాలిన గుర్తు తెలియని ఓ మహిళ మృతదేహం కనిపించిందన్న ఫిర్యాదు మేరకు దుబ్బాక పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. దర్యాప్తులో భాగంగా స్థానిక పోలీసులతోపాటు సీసీఎస్, ట్రాన్స్పోర్ట్ తో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి నిందితుల కోసం గాలించారు. మహిళను హత్య చేసి కాల్చినట్టుగా పోలీసులు నిర్ధారించారు. మృతదేహం భూంపల్లి గ్రామానికి చెందిన అతికం విజయ(45) గా గుర్తించారు. సీసీ టీవీ ఫుటేజ్ ఆధారంగా అదే గ్రామానికి చెందిన తల్లి, కొడుకు కలిసి హత్య చేసినట్టుగా పోలీసులు తేల్చారు. నిందితుల ఇంటికి సమీపంలో విజయ ఒంటరిగా నివసిస్తోంది. ఈ నెల 8న సాయంత్రం నిందితులు తమ కిరాణం షాప్ లోకి పిలిచి విజయ గొంతు నులిమి చంపారు. ఆదే రోజు రాత్రి శవాన్ని టీవీఎస్ ఎక్సెల్ వాహనంపై రామక్కపేట గ్రామ శివారుకు తరలించి రోడ్డు పక్కన పెట్రోల్ పోసి కాల్చివేసినట్టు పోలీసుల విచారణలో నిందితులు అంగీకరించారు. గతేడాది మే 28న డబుల్ బెడ్రూంలలో నివాసముంటున్న కుంట రేఖను కూడా చంపి అచ్చుమాయిపల్లి గ్రామ శివారులో కాల్చివేశారని విచారణలో వెల్లడైంది. గతేడాది జూన్ లో భూంపల్లి గ్రామానికి చెందిన అన్నపూర్ణ అనే మహిళ ఉదయం వాకింగ్ చేస్తుండగా, ఆమెను కొట్టి మెడలోవున్న 5 తులాల పుస్తెలతాడును దొంగిలించారు. నిందితుల నుంచి 5.61 తులాల బంగారు, 53 తులాల వెండి ఆభరణాలు, టీవీఎస్ ఎక్సెల్ వాహనం, రూ.లక్షా మూడు వేల నగదు, రెండు మొబైలు ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితురాలిని అరెస్ట్ చేసి కోర్టుకు, బాలుడిని జువైనల్ హోంకు తరలించినట్టు సీపీ తెలిపారు. ఇలావుండగా టీ పాయింట్ల వద్ద కూర్చుని గ్రామంలోని వారి ఆస్తులు, గొడవలను పరిశీలించే ఈ ముఠా.. త్వరలోనే మరో నలుగురిని అంతమొందించేందుకు టార్గెట్ పెట్టుకున్నట్లు దర్యాప్తులో తేలింది. వారం వ్యవధిలో కేసును ఛేదించిన సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, దుబ్బాక సీఐ రాజేష్, ఎస్ఐ కీర్తిరాజు, భూంపల్లి, మిరుదొడ్డి ఎస్ఐలు రాజశేఖర్, సతీష్, సైఫ్అలీ, సీసీఎస్ సదన్ కుమార్, ఇన్స్పెక్టర్ జాన్ రెడ్డి టాస్కోఫోర్స్ ఇన్స్పెక్టర్ శ్రీధర్, సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందిచారు.